ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20.01.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిధి బృందం స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్ చేరుకుంది.

2. తెలంగాణ రాష్ట్రం సున్నపు రాయి, ఇనుప ఖనిజం, మాంగనీస్, గ్రానైట్ వంటి చిన్నా, పెద్ద ఖనిజ నిక్షేపాలతో సమృద్ధిగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

3. కార్మిక బోర్డు అసంఘటిత రంగ కార్మికులను సామాజిక భద్రత కిందకు తీసుకువస్తుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ చెప్పారు.

4. ప్రసార మాధ్యమం ప్రజాస్వామ్య మూల స్తంభాలలో ఒకటని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు.

**CM-DAVOS:**

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఈ ఉదయం స్విట్జర్లాండ్ లోని దావోస్ చేరుకుంది. జ్యూరిచ్ విమానాశ్రయంలో ఈ బృందానికి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు ఉన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు తీసుకురావడమే ధ్యేయంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం దావోస్ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఇరువురు ముఖ్యమంత్రులు తారసపడి కొద్ది సేపు ముచ్చటించుకున్నారు. ఈరోజు నుంచి

ఐదు రోజుల పాటు జరగనున్న 55వ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సు  లో తెలంగాణాకు పెట్టుబడులు రాబట్టేందుకు పారిశ్రామిక వేత్తలతో ముచ్చటిస్తారు.

**PN**

ఉప ముఖ్యమంత్రి

తెలంగాణ రాష్ట్రంలో సున్నపురాయి (లై మ్ స్టోన్), ఇనుప ఖనిజం (ఐరన్ ఓర్), మాంగనీసు, క్వార్డ్జ్, గ్రానైట్, రోడ్డు మెటల్, డోలమైట్ తదితర పెద్ద , చిన్న ఖనిజ నిక్షేపాలతో సమృద్ధిగా ఉందని ఉప ముఖ్యమంత్రి  భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఒడిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ ఖనిజ మంత్రుల సమావేశంలో ఆయన ఈ రోజు మాట్లాడారు. రాష్ట్రంలో 2014లో ఖనిజ ఆదాయం 1,958 కోట్ల రూపాయలు ఉండగా 2023 - 24 నాటికి 5,540 కోట్ల రూపాయలుకు  ఆదాయం పెరిగిందని తెలిపారు. 2024-25, 2025-26  సంవత్సరాల్లో లైమ్క్ స్టోన్  ,  మాంగనీస్ వంటి   32  పెద్ద ఖనిజా బ్లాకులను వేలం వేయాలన్న కార్యాచరణ ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన సమావేశంలో వివరించారు.   ఖనిజాలు ఆర్థిక అభివృద్ధి దేశీయ పరిశ్రమను ప్రోత్సహించేందుకు  , దిగుమతి పై ఆధారాన్ని తగ్గించేందుకు దోహదపడాలని అన్నారు. రాష్ట్రంలో మొత్తం    2,552 మైనింగ్, ఖనిజ గనుల లీజులు ఉన్నాయని వివరించారు.

PN

**MANDAVIYA:**

అసంఘటిత రంగ కార్మికులను త్వరలోనే సామాజిక భద్రత పరిధిలోకి కార్మిక బోర్డు తీసుకువస్తుందని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల క్రమబద్దీకరణ, సాంఘీక భద్రతకు సంబంధించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును న్యూఢిల్లీలో ఆయన ఈరోజు ప్రారం   భించి మాట్లాడుతూ... అసంఘటిత రంగ కార్మికులకు ఎటువంటి వివక్ష లేకుండా భద్రత కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందని చెప్పారు. ప్రభుత్వ ఆరోగ్య భద్రత పథకాల నుంచి 60 కోట్ల మంది లబ్ది

పొందుతున్నారని, 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య చికిత్స పొందుతున్నారని చెప్పారు. మౌలికమైన ఆహార భద్రత కింద ప్రతి ఒక్కరికి దాదాపు 5 కిలో గ్రాములు ఆహార ధాన్యాలను ప్రభుత్వం అందిస్తోందని మంత్రి చెప్పారు.

**NSD**

**AWARDS:**

రాష్ట్రంలో 'గవర్నర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2024 ' గ్రహీతలను గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన 8 మంది కి, సంస్థల కు అవార్డులు అందజేస్తారు. గణతంత్ర దినోత్సవం రోజున తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. పర్యావరణ పరిరక్షణ , వికలాంగుల సంక్షేమం, క్రీడలు, సంస్కృతి రంగాలలో విశిష్ట సేవలందించిన వారికి సంస్థలకు ఏటా గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేస్తారు. ప్రతి గ్రహీతకు ఒక జ్ఞాపిక , 2 లక్షల రూపాయల నగదు బహుమతిని అందిస్తారు. అవార్డు గ్రహీతలలో దుశర్ల సత్యనారాయణ , అరికపూడి రఘు , పారాలింపిక్ పతక విజేత జీవాంజీ దీప్తి , ప్రొఫెసర్ ఎం. పాండురంగారావు , పి.బి.కృష్ణభారతి సంయుక్తంగా ధ్రువాంశు సంస్థ ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ఆదిత్యమెహతా ఫౌండేషన్ సంస్కృతి ఫౌండేషన్ ఈ అవార్డులు అందుకుంటాయి.

**PN**

**REVIEW:**

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సజావుగా నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అధికారులను కోరారు. పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తదితర అధికారులతో సహా సీనియర్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత విభాగాలతో సరైన సమన్వయం తో పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.

**PN**

**దామోదర్ రాజనర్సింహ**

విద్యా, వైద్య రంగాల బలోపేతనికి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తుందని   రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈరోజు ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడు మండలాలలో కస్తూర్బా , ఆదర్శ, బుదేరా డిగ్రీ కళాశాలలో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. మునిపల్లి మండలం బుదేరా లోనీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్          , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతుల భవన నిర్మాణాలను , డ్రైనేజీ వ్యవస్థను, క్రీడా మైదాన నిర్మాణ పనులను, కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి రాజనర్సింహ పరిశీలించారు.

పిటిసి, సంగారెడ్డి

**KTR:**

ఆటో రిక్షా డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యూహాత్మక ఒత్తిడి తీసుకురావాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు కోరారు. అసంఘటిత రంగం కార్మికులతో పాటు అన్ని రంగాలలో కార్మికుల కోసం తాను పోరాడుతానని చెప్పారు. తెలంగాణ భవన్ లో ఈరోజు ఆయన బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తారక రామారావు మాట్లాడుతూ... వచ్చే నాలుగేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను నెరవేర్చే వరకు తాము విశ్రమించనని వాగ్దానం చేశారు. ఆటోరిక్షా డ్రైవర్లు, అసంఘటిత రంగం కార్మికుల ఇబ్బందులపై ఉదయం చేయాలని బీఆర్ఎస్ నేత తారక రామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**PN**

**GOVERNOR:**

ప్రసార మాధ్యమం ప్రజాస్వామ్య మూల స్తంభాలలో ఒకటని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు. హైదరాబాద్, రాజ్ భవన్ లో ఈరోజు తెలంగాణ జర్నలిస్ట్ సంఘం 2025 డైరీని విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీడియా ప్రజలకు, పాలకులకు మధ్య అనుసంధాన కర్త అని, ఎప్పటికప్పుడు ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు అందిస్తుందని చెప్పారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞాన రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మీడియా రంగంలో కూడా జర్నలిస్ట్ లు కృషి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాదుకుల బాలస్వామి, ప్రధాన కార్యదర్శి జులూరి రమేష్, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**PN**

**నిజాంపేట్ మున్సిపాలిటి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపాలిటి పరిధి లో 7 కోట్ల 89 లక్షల రూపాయల వ్యయం తో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. నిజాంపేట నుండి బాచుపల్లి వరకు 4 కోట్ల 69 లక్షల రూపాయల తో డివైడర్ నిర్మాణాలు , బాచుపల్లి లోని దీపిక కాలనీ నుండి పూజిత కాలనీ వరకు కోటి 20 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు , 2 కోట్ల 20 లక్షల రూపాయల తో తెలుగు యూనివర్సిటీ వద్ద బీటీ రోడ్డు మహేందర్ రెడ్డి ప్రారంభించారు.

PTC, మల్కాజీగిరి

**GAMES MEET:**

హైదరాబాద్ నగర పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ ఈరోజు శివకుమార్ లాల్ పోలీస్ స్టేడియంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ అధ్యక్షత వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో పోలీస్ లకు స్ఫూర్తినిచ్చేందుకు ఒలంపిక్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తదితరులు పాల్గొంటున్నారు. పోలీస్ దళాల్లో దేహ దారుఢ్యాన్ని, బృంద స్ఫూర్తిని పెంపొందుంచేందుకు ఈ కార్యక్రమం జరుగుతోంది.

**పిటిసి, హైదరాబాద్**

**నాగర్ కర్నూల్ - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

నాగర్‌కర్నూల్ నియోజకవర్గం, తాడూర్ మండలానికి చెందిన 21 మంది రైతులకు ప్రభుత్వ సబ్సిడీ కింద మంజూరైన స్ప్రింక్లర్లను శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీ కింద 24 వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని అన్నారు.

**PTC, నాగర్‌కర్నూల్**

**NALGONDA:**

గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు వ్యతిరేకంగా ప్రతిపాదించిన రైతు మహ్ ధర్నకు నల్గొండ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీనిపై బిఆర్ఎస్ నాయకులు హైకోర్టుకు వెళ్లారు. 10 గంటల నుంచి 4 గంటల వరకు నల్గొండ లోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద ధర్నాకు అనుమతి కోరుతూ పార్టీ నగర అధ్యక్షుడు బి దేవేందర్ పోలీసులకు దరఖాస్తు చేయగా, దాన్ని పోలీసులు తిరస్కరించారు.

**PTC, NLG**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 20TH JAN, 2025**
**SDP:HR (Released at 16:30) PAGE NO: 01**

**<u>GOVERNOR:</u>** Telangana Governor Jishnu Dev Verma said media is one of the pillars of democracy. Addressing the gathering after launching the Journalists Association of Telangana (JAT) 2025 diary at Raj Bhavan in Hyderabad today, Jishnu Dev Verma said media is a bridge between the people and the rulers

providing information from time to time. He said that it is commendable that journalists are working in line with the changes coming in the media sector in line with the growing technology. He said that everyone is indebted to the media sector, which is competing with time and taking care of society moment by moment. Journalists Association of Telangana State President Pagudakula Balaswamy, State General Secretary Juluri Ramesh, and others participated in the program.PN 10

**CM-DAVOS:** Chief Minister Revanth Reddy who is leading a State delegation to the World Economic Forum (WEF) Annual Conference in Davos arrived in Zurich in Switzerland this morning. The delegation received a grand welcome from the Telangana diaspora at Zurich Airport. Accompanying the Chief Minister were State IT Minister Sridhar Babu and senior officials from Industries Department. Coincidentally, the delegation led by Andhra Pradesh Chief Minister Chandrababu Naidu also arrived at Zurich Airport around same time. The Chief Ministers and Ministers of both Telugu States exchanged greetings and briefly interacted before posing for photographs together. On the first day of WEF Conference, Chief Minister Revanth Reddy is scheduled to meet several leading industrialists.PN10

**MANDAVIYA:**Union Labour and Employment Minister Dr. Mansukh Mandaviya today said labour board will soon bring gig workers under social security. Dr. Mandaviya made this statement after inaugurating two-day International Seminar on Formalization and Social Security Coverage for Workers in Informal Sector in New Delhi. He highlighted social security for workers, without any kind of discrimination, is priority of the government. Dr. Mandaviya informed that around 60 crore people are covered under health security schemes of government and receive free medical treatment of up to five lakh rupees. The Minister mentioned that around 5 kilograms of food grains are provided to people so that no one is deprived of basic food. NSD 10

-

**PLI WHITE GOODS:** Union Government has said 24 companies have been selected under Production Linked Incentive, PLI Scheme for White Goods (Air Conditioners and LED Lights) with committed investment of three thousand 516 crore rupees. Commerce and Industry Ministry said these companies include ten manufacturers of components of Air Conditioners and eight manufacturers of LED Lights. In the third round of the on-line application window of PLI Scheme, a total of 38 applications were received. NSD 7

**POST**: The Department of Posts has organized a three-day event to mark the celebration of 75 Years of the adoption of constitution of India in New Delhi. The event is taking place at the National Philatelic Museum and offering a variety of fun and engaging activities for visitors of all ages. It aims to engage citizens in reflecting on values enshrined in Constitution while fostering a sense of unity and national pride. During the celebration, exhibition, quiz, stamp safari and letter writing competition will be organised. Communications Minister Jyotiraditya Scindia visited the museum of philately today. Talking to reporters, Scindia said students were brought to this museum to give them awareness about the Constitution, philately, and India Post. NSD 10

**KTR:** BRS working president KT Rama Rao emphasised the need to build a strategic pressure on the Congress government in the State to deliver its pending promises to workers in unorganised sectors including auto-rickshaw drivers and gig workers among others. He vowed to fight for rights of workers in all sectors especially unorganised sector. He released the BRS Karmika Vibhagam (BRSKV) calendar at Telangana Bhavan today. Addressing the gathering, Rama Rao declared the BRS would not rest until Congress delivered on its 420 promises over

the next four years. He urged the BRSKV to spearhead campaigns highlighting plight of auto-rickshaw drivers, gig workers, and others. PN 9

**GAMES MEET:** The Hyderabad City Police Sports and Games Meet began today at Shiva Kumar Lal Police Stadium. The City Police Commissioner C.V. Anand presided over the event. The three day meet attracted notable sports figures, including Olympic badminton stars Saina Nehwal and Parupalli Kashyap, who are taking part to encourage and inspire the police personnel. The sports event aims to promote fitness and team spirit among the police force, fostering a sense of camaraderie and healthy competition. PN 7



**MYLARAM:** Tension prevailed in Mylaram village under Balmoor mandal in Nagarkurnool district this morning after farmers and villagers launched a relay hunger strike against mining exploration in vicinities and with police arresting the protesters. To prevent mining, the residents put up barricades on the roads leading to village. Since the last few months, farmers and residents have been opposing mining exploration in the locality, citing adverse impact on nature, their lives and livelihood. Meanwhile, political scientist and professor Haragopal, Human Rights Association State president Gaddam Laxman and others were denied permission from visiting the village. PTC/NGK 9

**SCAM:** Telangana police issued warning regarding a new cyber scam targeting UPI (Unified Payments Interface) users, called the "Jumped Deposit Scam." According to authorities, fraudsters are depositing small amounts of money into victims' bank accounts and then convincing them to return larger sums. The police advised citizens not to check their bank balance immediately after receiving an unexpected deposit and caution against responding to any calls from individuals claiming to have made deposit. When victim opens their banking app and enters

their UPI PIN to check their balance, the fraudster sends a fake payment request. If the victim authorizes the request, they unwittingly transfer a larger amount. PN9

**NALGONDA:** The Nalgonda police today denied permission for the proposed Rythu Maha Dharna being organised by the BRS party in protest against the State government's failure to fulfill its promises given to farmers during the last Assembly elections. The BRS leaders proposed to approach the High Court for permission. BRS town president Bhonagiri Devender submitted an application to the police to organise protest at Clock Tower Centre in Nalgonda from 10 am to 4 pm. However, police rejected it citing traffic congestion as a reason. PTC/NLG7

**KILLED:** A Hyderabad youth Ravi Teja, was shot dead by unidentified assailants in the United States last night. Reports reaching Hyderabad said the incident occurred in Washington Ace, with Ravi Teja succumbing to his injuries on the spot. Ravi Teja, a resident of Chaitanyapuri near Kothapet moved to U.S. in March 2022 for higher studies. Having recently completed his master's degree, he was searching for job opportunities. DESK 6



**REVIEW:** State Roads and Buildings Special Chief Secretary Vikas Raj asked officials to make elaborate arrangements for smooth conduct of Republic Day celebrations at Parade Grounds in Secunderabad. He reviewed the arrangements with senior officials including Director- General of Police Jitender, Hyderabad Collector Anudeep Durishetty and other officials. He underscored the need for proper coordination with the departments concerned for the successful conduct of the celebrations. Speaking on the occasion, Vikas Raj instructed officials to complete the levelling of the ground at the earliest and ensure cleanliness of the premises. PN 9

**AWARDS:** The Telangana Governor's Office has announced the recipients of the 'Governor's Excellence Awards-2024'. A total of 8 individuals and organizations have been selected for their exceptional contributions in various fields. The awards will be presented by Telangana Governor Jishnu Dev Verma on Republic Day. The Governor's Excellence Awards will be given annually to individuals and organizations excelling in the fields of environment protection, welfare of the disabled, sports, and culture. Each recipient will receive a memento and a cash prize of 2 lakh rupees. The awardees include Dusharla Satyanarayana, Arikapudi Raghu, Paralympic medalist Jivanji Deepthi, Professor M. Panduranga Rao and P.B. Krishnabharti (jointly) Dhruvamshu Organization LV Prasad Eye Hospital Aditya Mehta Foundation Samsuktri Foundation. PN 11

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy delegation to World Economic Forum (WEF) Annual Conference in Davos arrives in Zurich in Switzerland.
2. Union Labour and Employment Minister Dr. Mansukh Mandaviya today said labour board will soon bring gig workers under social security.
3. BRS working president Taraka Rama Rao declares the party not rest until Congress government delivers its 420 promises over the next four years.
4. The Hyderabad City Police Sports and Games Meet begins today.

**ORDER-** CM DAVOS – MANDAVIYA – KTR – GOVERNOR – MYLARAM – KILLED- **BREAK -** POST – NALGONDA – GAMES MEET – AWARDS – REVIEW - SCAM – PLI WHITE GOODS – OTHER ITEMS IF ANY...